ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–1 5, ఫిబ్రవరి, 2015

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలిదశ ఉద్యమ నిర్మాతల్లో ఒకరు అయిన సంతపురి రఘువీర్ రావు (84) మృతి పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రగాఢ సంతాపం తెలిపారు. మెదక్ జిల్లాకు చెందిన రఘువీర్ రావు 1969 లో తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించి అనేక ప్రాంతాల్లో పర్యటించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. టిఆర్ఎస్ ఆవిర్భావ సమయంలో కూడా తనకు అండదండగా నిలిచారని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ ఉద్యమకారుని గానే కాకుండా, పాత్రికేయునిగా కూడా రఘువీర్ రావు సేవలు అందించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అసెంబ్లీలో ట్రాన్స్‌లేటర్ గా కూడా విధులు నిర్వహించిన రఘువీర్ రావు కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్నప్పటికి స్వయంగా సెక్రటేరియట్‌కు వచ్చి తనను ఆశీర్వదించిన సందర్భాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా జైలు శిక్ష కూడా అనుభవించిన రఘువీర్ రావు తనలాంటి వారికి మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం